VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 40

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 17 జూన్ 2025

## బహుముఖ సేవకులు గ్రంధి కాంతారావు తో ఆత్మీయ కలయిక







**గుంటూరు,కలంకౌంటర్ :** క్రేన్ సంస్థలు అధినేత గ్రంధి వెంకట సత్య లక్ష్మీ కాంతారావు ను మర్యాద పూర్వకంగా కలిసిన రవికుమార్.ఈ సందర్భంగా క్రేన్ సంస్థలు అధినేత కాంతారావు ని సన్మానించిన రవికుమార్.అనంతరం రవికుమార్ కు వినాయక విగ్రహం , క్రేన్ సంస్థలు వ్యవస్థాపకులు గ్రంధి సుబ్బారావు చరిత్ర బుక్ అందజేసిన క్రేన్ సంస్థలు అధినేత గ్రంధి కాంతారావు .

**ఆశీస్సులు...** కలం కౌంటర్ దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని క్రేన్ సంస్థలు అధినేత గ్రంధి కాంతారావు రవికుమార్ కు ఆశీస్సులు అందజేశారు.పత్రిక గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారవేత్త వైభవ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం

● 5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ ● నాకు నచ్చిన నగరం విశాఖ... ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు ● యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి ● విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం ● విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి ● -మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి ● అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష










**విశాఖటపన్నం, కలంకౌంటర్ :** ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**నాకు నచ్చిన నగరం విశాఖ..** 'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు.

**డిక్లరేషన్ ప్రకటిస్తాం...** 'నేను ఇప్పటి

- 2లో








# అధునాతన వైద్య పరికరాలతో శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి

## – అట్టహాసంగా శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ ప్రారంభం



**కందుకూరు, కలంకౌంటర్ :** అధునాతన వైద్య పరికరాలతో శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కందుకూరు పట్టణం ప్రశాంతి థియేటర్ సమీపంలో డాక్టర్ సునీల్ హార్ట్ కేర్ సెంటర్ నందు ఆదివారం ఉదయం అట్టహాసంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులమీదుగా శక్తి చిన్నపిల్లల అధునాతన వైద్యశాల ప్రారంభించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్, వంటి మెట్రోపాలిటన్ సిటీలలో ఉండే ఎన్ ఐ సి యూ, పి ఐ సి యూ, అధునాతన వైద్య పరికరాలు కందుకూరు శక్తి వైద్యశాలలో ప్రముఖచిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.వి అశోక్ చౌదరి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి, అత్యాధునిక పరికరాలతో చిన్నపిల్లలకు వైద్యం ఇకనుంచి కందుకూరులోనే అందుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి చెప్పారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో ఉండే చిన్న పిల్లలకు ఒక మంచి వరం అని అన్నారు. శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ ద్వారా చిన్న పిల్లలకు డాక్టర్ అశోక్ అధునాతన సేవలు అందిస్తారని అన్నారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ మాట్లాడుతూ గతంలో చిన్నపిల్లల వైద్యం కోసం ఒంగోలు విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేది, కానీ ఇప్పుడు ఆ ఇబ్బంది లేకుండా కందుకూరు పట్టణంలోని అధునాతన పరికరాలతో మంచి చిన్నపిల్లల వెంటిలేటర్లు తో కూడిన ఐసియును డాక్టర్ అశోక్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం కందుకూరు పరిసర ప్రాంత వాసులకు ఎంతో సౌకర్యం అని అన్నారు. డాక్టర్ కే వి అశోక్ చౌదరి మాట్లాడుతూ తన శక్తి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డికి, మాజీ శాసనసభ్యులు దివి శివరామ్ కి, కందుకూరు డిఎస్పి కి, ప్రారంభోత్సవానికి విచ్చేసిన బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నపిల్లలకు తమ శక్తి హాస్పిటల్ ద్వారా మంచి వైద్యాన్ని అందిస్తానని తెలిపారు. పిల్లల ఆరోగ్యానికి భరోసా కలిగించే విధంగా తమ వైద్య విధానాలు ఉంటాయన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే అనిల్, డాక్టర్ పేరయ్య దంపతులు, సూర్య సూర్య బార్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసాద్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, న్యాయవాది శ్రీధర్ నాయుడు,మాదాల మాల్యాద్రి, చిలకపాటి మధు, ఆదిత్య శ్రీను, రాంబాబు, కోట సురేంద్ర, గుర్రం అల్లూరయ్య, పట్టణ ప్రముఖులు, డాక్టర్ బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు - కమిషనర్ ఎన్.మౌర్య






**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 12 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఆదిలక్ష్మీ, కుడితి సుబ్రమణ్యం కోరారు. నగరంలోని కుమ్మరి తోపు నందు అదనంగా పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని, సంజయ్ గాంధీ కాలనిలో ఓ మహిళ అక్రమ నిర్మాణం చేపట్టి హాస్టల్ నిర్వహిస్తున్నారు ఆక్రమణలు తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద కాలువలు శుభ్రం చేయించాలని, కరకంబాడి డి మార్ట్ పక్కనున్న ప్రాంతంలో వేర్వేరు పేర్ల మీద బిల్లులు వస్తున్నాయి ఒకే పేరు మీద వచ్చేలా చూడాలని, రైల్వేకాలనిలో తవ్వి వదిలేసిన కాలువలు పూడ్చాలని, గిరిజన కళాశాలకు యుడిఎస్ కనెక్షన్ ఇప్పించాలని, పి.హెచ్ వర్కర్ గా పనిచేస్తూ నా భర్త మరణించాడని, తనకు ఉద్యోగం ఇప్పించాలని వనజ అనే మహిళ కోరారని, తనకు ఆస్తి లేకున్నా ఆన్లైన్ లో చూపించడం వలన తనకు పింఛన్ రావడం లేదు సరి చేయించాలని, జర్నలిస్ట్ కాలనిలో కుక్కల బెడద తగ్గేలా చూడాలని, తెలుగు తల్లి విగ్రహం కు కలశం ఏర్పాటు చేయాలని, బస్టాండ్ సమీపంలోని రోడ్లలో గుంతలు పూడ్చాలని, సత్యనారాయణ పురం వద్ద వేసిన కొత్త రోడ్డు నందు నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, కాటన్ మిల్లు నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# తెలుగు ఫాంట్స్ రూపకల్పనకు బుద్ధప్రసాద్ కృషి అపూర్వం

## –మండలి ఫాంట్ ద్వారా వంద దేశాల్లో ప్రచురణలు

**అవనిగడ్డ,కలంకౌంటర్ :** తెలుగు ఫాంట్స్ రూపకల్పనకు ఉమ్మడి రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులుగా మండలి బుద్ధప్రసాద్ కృషి అపూర్వమని మలేషియా కస్తూరి విజయం పబ్లికేషన్స్ సహ వ్యవస్థాపకులు సుధీర్ రెడ్డి పామిరెడ్డి సోమవారం అన్నారు. అవనిగడ్డలోని ఎమ్మెల్యే మండలి నివాసంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి తెలుగు వెలుగు పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలోనే తెలుగు గూగుల్ ఫాంట్స్, స్పెల్ చెకర్ అవసరాన్ని దూరదృష్టితో బుద్ధప్రసాద్ గుర్తించి అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సహకారంతో తెలుగు గూగుల్ ఫాంట్స్ తయారు చేయించి గూగుల్ సహకారంతో వినియోగంలోకి తెచ్చారన్నారు. నాటి ఫాంట్స్ లో ఒకటైన మండలి ఫాంట్ ద్వారా తమ పబ్లికేషన్ ద్వారా నాలుగు సంవత్సరాల నుండి 125 పుస్తకాలు వంద దేశాల్లో ప్రింట్ ఆన్ డిమాండ్ పద్ధతిలో తెలుగు రచనలు, పరిశోధనాత్మక గ్రంథాలు, కవితలు ప్రచురిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ఆయనను ఘనంగా సత్కరించారు.




# ఆప్కో, లేపాక్షి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త డిజైన్ పోటీ

## - గోడ పత్రికను ఆవిష్కరించిన విశ్వ మనోహరన్

**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదా య హస్తకళలు, చేనేత కళలకు ఆధునిక రూపమిచ్చే ఉద్దేశంతో ఆప్కో, లేపాక్షి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త డిజైన్ పోటీని నిర్వహిస్తున్నట్లు ఈ సంస్థల ఎండి విశ్వ మనోహరన్ తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ సైతం ఈ పోటీలో భాగస్వామిగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ హస్తకళలుగా గుర్తింపు పొందిన కొండపల్లి, ఎటికొప్పాక బొమ్మలు, కలంకారి ప్రింట్లు, లెదర్ పప్పెట్రీ, వుడ్ కార్వింగ్‌లు , నేత కళలుగా ప్రసిద్ధి చెందిన ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, బందరు ఇత్యాది – ఆధారంగా నూతనంగా రూపొందించిన వస్త్రాలు, సూక్ష్మ జ్ఞాపికల విభాగంలో నూతనత్వం ఉట్టిపడేలా కొత్త డిజైన్లను ఆహ్వానిస్తున్నారు. వినియోగ ప్రయోజనమున్న వస్తువులకు ప్రాధాన్యత ఇస్తారు. పోటీకి 18 సంవత్సరాల పైబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కళాకారులు, నేతన్నలు, డిజైనర్లు, విద్యార్థులు పాల్గొనవచ్చు. సృజనాత్మకత, సంప్రదాయ నైపుణ్యం, స్థిరత్వం వంటి ప్రమాణాల ఆధారంగా విజేతలను నిపుణుల కమిటీ ఎంపిక చేస్తుంది. ప్రతి విభాగంలో మూడేసి బహుమతులు ప్రకటిస్తారు – మొత్తం 30 బహుమతులు. మొదటి బహుమతి ?25,000, రెండో బహుమతి ?15,000, మూడో బహుమతి ?10,000. మొత్తం ప్రైజ్ మనీ ?5 లక్షలను ఆప్కో, లేపాక్షి సంయుక్తంగా అందజేస్తున్నాయి. పాల్గొనదలచిన వారు తమ రూపొందించిన నమూనాలను 2025 జూలై 16లోపు సమీప లేపాక్షి లేదా ఆప్కో షోరూమ్‌లలో అందించాలి. ఇది జూన్ 17న ప్రారంభమైన 30 రోజుల వ్యవధిలో ముగుస్తుంది. వివరాలు, మార్గదర్శకాల కోసం ఈ వెబ్‌సైట్‌లను సందర్శించవచ్చని విశ్వ మనోహరన్ తెలిపారు. https://lepakshihandicrafts.gov.in https://www.apcofabrics.com

# జిల్లా ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్




**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఆయేషా బేగం సోమవారం జిల్లా ఎస్పీ ఛాంబర్ లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. షేక్ ఆయేషా బేగంను నెల్లూరు జిల్లా ఏపీఎస్‌బీసీఎల్ లో విధులు నిర్వహిస్తూ ప్రకాశం జిల్లాకు బదిలీ పై వచ్చారు.

# షోయబ్ ను అభినందించిన సిద్ధార్థ యాజమాన్యం



**కందుకూరు,కలంకౌంటర్ :** ఇటీవల పట్టణంలో రైతు బజారు సెంటర్ లో 7 లక్షల విలువ చేసే బంగారం ను పోయిన విషయం తెలిసిందే. అయితే ఆ బంగారం సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న మా విద్యార్థి షోయబ్ కు దొరకటం దొరికిన బంగారం ను నిజాయితీగా పోలీసులు కు అప్పగించారు. ఈ విధంగా చేసినందుకు షోయబ్ నిజాయితీకి అందరూ ప్రశంసించారు. అందులో భాగంగా నేడు మా పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ జి రామారావు చిన్న వయసులో ఇంత నిజాయితీగా ఉండటం అనేది అరుదుగా ఉంటుంది నిజంగా ప్రతి విద్యార్థి షోయబ్ ను ఆదర్శంగా తీసుకోవాలని చదువుల్లో కూడా ఉన్నతంగా రాణించాలని అభినందిస్తూ ఇలా చేసినందుకు తొమ్మిదవ తరగతిలో పాఠశాల ఫీజులో 50% రాయితీ కనిపిస్తూ పాఠశాల కరస్పాండెంట్ ప్రకటించారు తదనంతరం ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండ్ రామారావు విద్యార్థికి శాలువా పుష్పగుచమిచ్చి ఘనంగా సన్మానం చేశారు.

# అమరావతి రాజధాని నిర్మాణం ఏ విఘ్నాలు లేకుండా త్వరగా పూర్తి కావాలని 72 అడుగుల మహా మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తాము - దూండి గణేష సేవా సమితి కార్యవర్గం

- సితార సెంటర్లోని లేబర్ కాలనీ మైదానంలో 72 అడుగుల దూండి గణేష మట్టి విగ్రహ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి భారీగా హాజరైన భక్తులు,కూటమి నాయకులు మరియు వ్యాపారస్తులు
- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్, టీడీపీ కార్యాలయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, కార్పొరేటర్లు మరియు కూటమి నాయకులు









**విజయవాడ,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకుండా ఆ విఘ్నాధిపతి కాపాడాలని , రాష్ట్ర ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ కోరుకున్నారు. దూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు సోమవారం జరిగిన శంఖుస్థాపన మహోత్సవానికి కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్,మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి దూండి గణేష సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దూండి రాకేష్ తో పాటు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్,అశోక్ బాబు పూజ కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయటంతోపాటు షెడ్డు నిర్మాణానికి కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహం రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయటం ప్రజలందరి అదృష్టమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో సినీ నటుడు సుమన్ తో కలిసి పాల్గొనటం చాలా సంతోషంగా వుందన్నారు. వినాయకచవితి కి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మించిన ఎత్తులో మట్టి తో వినాయక విగ్రహం తయారు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తున్నందుకు దూండి గణేష సేవా సమితికి అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, దూండి గణేష సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దూండి రాకేష్ మాట్లాడుతూ గతంలో మొదటిసారి 63 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, తదుపరి మూడు సంవత్సరాలు 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం త్వరగా పూర్తియ్యి ఆ అభివృద్ధిని ప్రజలందరూ అందుకోవాలనే ఆకాంక్షతో 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహానికి 5వ సారి భూమి పూజ శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా వుందన్నారు. అతిథులుగా విచ్చేసిన కేశినేని వెంకట్, సినీనటుడు సుమన్ కి,మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. మహామట్టి గణపతి పోస్టర్ లాంచ్ కార్యక్రమం త్వరలోనే వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దూండి గణేష సేవాసమితి కమిటీ సభ్యులు దర్శి సుబ్బారావు,కొత్త ముక్తేశ్వరరావు, గడ్డం రవి, పేర్ల రవి, చైతన్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్,జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు,బాడిద శంకర్, విజయలక్ష్మి, కార్పొరేటర్లు ఉమ్మడి చంటి,అప్పాజి, బొల్లా విజయ్, రాజేష్, కృష్ణ, దుర్గారావు మరియు డివిజన్ అధ్యక్షులు శివశర్మ, పేరం సత్యనారాయణ,సంతోష్, సుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకులు రేగళ్ల లక్ష్మణారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రముఖులతో ఆత్మీయ కలయిక



**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు నగర ప్రముఖులు వైభవ్ నాగేశ్వరావు, గుప్తాస్ ఇండస్ట్రీస్ అధినేత విజయకుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రవికుమార్.

# ఐ జీ త్రిపాఠి తో ఆత్మీయ కలయిక




**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు రేంజ్ ఐ జీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి నీ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రవికుమార్.పత్రిక నిర్వహణ, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐ జీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి మాట్లాడుతూ పత్రిక ప్రారంభం నుంచి ఎంతో కష్టపడుతూ పత్రికను నడుపుతున్న తీరు ప్రశంసనీయం అన్నారు. పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పిడుగు హరిప్రసాద్ కు ఆహ్వాన పత్రిక అందించిన బండి రామకృష్ణ

**విజయవాడ,కలంకౌంటర్ :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్" రాజకీయ కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు (శాసన మండలి విప్) పిడుగు హరిప్రసాద్ ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అనంతరం పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ౖతులకు సేవ చేసే అవకాశాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్పించారని రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు బండి రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అన్నదాతకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన నాయకులు ముప్పారాజ,అడప యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు








**బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ.అనంతరం ఘనంగా సన్మానించి న ఆర్యవైశ్య సంఘం నాయకులు.**

-బాపట్ల జిల్లా,కలంకౌంటర్ :










Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com